ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం, ఫిబ్రవరి 22, 2026 పేజీలు:8



# కామారెడ్డిలో ఉద్రిక్త పరిస్థితులు

- -కాంగ్రెస్ ,బిజెపి నాయకుల అరెస్టులు
- -ఎమ్మెల్యే రమణారెడ్డి హౌస్ అరెస్ట్
- -కాంగ్రెస్ పార్టీ నేత కారు ధ్వంసం చేసిన బిజెపి నాయకులు





కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 21

కామారెడ్డి జిల్లా కేంద్రంలో రాజకీయంగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. బిజెపి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ మధ్య సవాళ్లతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. కామారెడ్డిలో కాంగ్రెస్ వర్సెస్ బిజెపి మధ్య పొలిటికల్ వార్ నెలకొంది. సవాలు ప్రతి సవాల మధ్య ఇవాళ బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తనపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన ఆరోపణలకు స్పందించారు. ఆరోపణలు

- మిగతా 2లో..

## అసాంఘిక శక్తులపై చర్యలు తీసుకుంటాం

### ఎస్పీ రాజేష్‌చంద్ర



బాన్సువాడ ఆర్ సి ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)

పట్టణంలో అల్లర్లు సృష్టించాలనుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రాజేష్ చంద్ర హెచ్చరించారు. ఈ మేరకు బాన్సువాడ పోలీసస్టేషన్ లో విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని ఓ మాల్‌లో గురువారం సేల్స్‌గల్స్‌తో ఓ వ్యక్తి వాగ్వాదానికి దిగాడన్నారు. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందడంతో అతడిపై కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. అయితే కొందరు వ్యక్తులు ఈ ఘటనను దృష్టిలో పెట్టుకుని శుక్రవారం రాత్రి బాన్సువాడ పోలీస్?స్టేషన్? ఎదుట రాళ్లు రువ్వుతూ హంగామా చేశారన్నారు. ఈ ఘటనలో తమ కానిస్టేబుల్?కు గాయాలయ్యాయని తెలిపారు. కానిస్టేబుల్? ఇచ్చిన ఫిర్యాదు మేరకు 42 మందిపై కేసులు నమోదు చేయబోతున్నామని తెలిపారు. అలాగే బాన్సువాడ బంద్? అంటూ కొందరు పిలుపునిచ్చారని.. సోషల్? మీడియాలో సైతం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని.. వారిని సైతం అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇప్పటికే ఒకరిపై కేసు నమోదైందని.. మరికొందరిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు.



## కాటిపల్లి వర్సెస్ షబ్బీర్ అలీ

- కామారెడ్డిలో ఉద్రిక్తత - సవాళ్లపై సవాల్ విసురుకున్న నేతలు
- తూకెత్త మైకెత్త.. బడాబాబ్ పత్తా నై..?
- ఇద్దరి మధ్య వర్గ పోరు భగ్గుమన్న కార్యకర్తలు - కొనసాగుతున్న అరెస్టుల పర్వం
- బహిరంగ చర్చలు విఫలం అయ్యేందుకేనా..?- కోపోద్రికులైన కార్యకర్తలు
-- ముదురుతున్న కార్యకర్తల మధ్య వర్గ పోరు
-- శాంతి భద్రతలపై కట్టుదిట్టమైన చర్యలు

2 లో

## ఇంటర్నేషనల్ ట్విన్స్ డే

- సమరూపకులు..సమ్ థింగ్ స్పెషల్
- ఫిబ్రవరి 22 అంతర్జాతీయ కవలల దినోత్సవం

2 లో



# కామారెడ్డిలో ఉద్రిక్త పరిస్థితులు

చేయడం కాదు, ఆధారాలను తీసుకొని సరస్వతి శిశు మందిర్ కు రావాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి చెప్పడంతో పోలీసులు ఇవాళ ముందస్తుగా ఆయనను గృహనిర్బంధం చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద పోలీసులు పహారా కాస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వస్తున్న కాంగ్రెస్ నాయకులను ఎప్పటికప్పుడు పోలీసులు అరెస్టు చేసి తాడ్వాయి పోలీస్త స్టేషన్ కి తరలించారు . అటు బిజెపి నాయకులను సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిరెడ్డి మహేందర్ రెడ్డి కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించగా.. ఆగ్రహించిన బిజెపి నాయకులు, కార్యకర్తలు గిరెడ్డి మహేందర్ రెడ్డి కి చెందిన కారును పూర్తిగా ధ్వంసం చేశారు. పెట్రోల్ పోసి కారును తాగులపెట్టేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు కార్యకర్తలను చెదరగొట్టారు. ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు తమతో సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**మేము ఏ చర్చకైనా సిద్ధం**
**ఎన్ఎస్యఐ జిల్లా అధ్యక్షుడు ఐరన్ సందీప్**
**రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే బాధ్యత వహించేది ఎమ్మెల్యే నే**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఎన్ ఎస్ ఏ జిల్లా అధ్యక్షుడు ఐరన్ సందీప్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పార్టీ సిద్ధాంతం గాంధీయ సిద్ధాంతం, రెచ్చగొట్టే మాటలుమానుకోవాలని ఎమ్మెల్యే రమణారెడ్డికి తెలియజేశారు, శుక్రవారం రాత్రి నాకు ఫోన్ చేసి నాయకులను తీసుకొని శిశు మందిర్ పాఠశాలకు రావాలని తెలియజేశారు. దాని నేపథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీరు చెప్పిన నాయకులను తీసుకొని శిశు మందిరి పాఠశాలకు వచ్చాము, మీరు రాలేదు. సోషల్ మీడియాలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిజాలు నిగ్గు తేల్చుకుందామని సోషల్ మీడియాలో ప్రచారం చేశారు, దాని నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు శిశు మందిర్ పాఠశాలకు వచ్చారు. ఈరోజు జరిగిన సంఘటన పూర్తిగా ఎమ్మెల్యే రమణారెడ్డిగా బాధ్యత వహించాలి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిరక్షణ కమిటీలో ఇప్పటి ఎమ్మెల్యే రమణారెడ్డి కమిటీ సభ్యులు ఎలా అయ్యాడు? అదేవిధంగా అరోరా కాలేజ్ రమేష్ బాబు కామారెడ్డికి సంబంధించిన వ్యక్తి, కామారెడ్డి డిగ్రీ కాలేజీలో చదువుకున్నాడా ఆయనకు కమిటీ సభ్యులు సభ్యత్వం ఎలా ఇచ్చారు, ఎవరి ఒత్తిడి మేరకు కమిటీలో సభ్యులు చేర్చారు, ఆరోరా రమేష్ కుటుంబ సభ్యులకు కమిటీలు సభ్యత్వం ఇలా వచ్చింది? కమిటీ కార్యదర్శిగా ఉన్న రాజారెడ్డి సమయంలో వర్జినల్ డాక్యుమెంట్స్ అరోరా రమేష్ దగ్గరికి ఎలా వెళ్లాలి? కమిటీకి వచ్చిన కోట్లాది రూపాయలు ఎక్కడికి వెళ్లాయి అని ప్రశ్నించారు, 2008లో ఆర్డీవో ఇచ్చిన పత్రంలో కమిటీ సభ్యులు అవినీతి చేశారని తెలియజేశారు. విద్యార్థి నాయకుల పోరాటాల ద్వారానే ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై భూమి రిజిస్ట్రేషన్ అయ్యాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పండ్లరాజు, భీమ్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

**ఇది ట్రైలర్ మాత్రమే.. ఎమ్మెల్యే రమణారెడ్డి**

శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణారెడ్డి మాట్లాడుతూ ఇది ట్రయల్ మాత్రమే అని ముందు ముందు చాలా చూడాల్సింది ఉందని హెచ్చరించారు.నేను లెటర్లు రాస్తే వచ్చిన నిధులను తానే తెచ్చామని చెప్పుకుంటూ ఇంచార్జ్ మంత్రిని తీసుకువచ్చి షబ్బీర్ అలీ ప్రారంభోత్సవాలు చేస్తున్నారు.గత రెండు ఏళ్లుగా కామారెడ్డి నియోజకవర్గంలో నేను ఏమి మాట్లాడకుండా ఉంటే ఈ నియోజకవర్గానికి నవాబులాగ షబ్బీర్ అలీ చెలాయిస్తున్నారు.ఎదుటి వాళ్ళు బూతులు మాట్లాడే స్థాయికి నీ ప్రవర్తన మారింది.ప్రభుత్వ కళాశాలకు చెందిన భూములను లీస్ కు ఇవ్వడం ద్వారా ప్రభుత్వ కళాశాలకు ఆ స్థలాల కిరాయిలు వస్తున్నాయి.కళాశాల భూములకు సంబంధించి ఓ కాంగ్రెస్ నాయకుడు చేసిన విమర్శలకు అతన్ని ప్రభుత్వ కళాశాల వద్దకు చర్చకు రమ్మంటే కాంగ్రెస్ నాయకులు వందల సంఖ్యలో వచ్చి నా క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు దాడికి యత్నించారు.నేను చేసిన సవాల్ కు ఉదయం ప్రభుత్వ కళాశాల వద్దకు వద్దామంటే కామారెడ్డి శాంతి భద్రతల దృష్ట నన్ను బయటకి రావద్దంటే వారికి సహకరించి నేను బయటకు రాలేదు.గతంలో ఎన్నిసార్లు పోటీ చేసినా, ఎక్కడ పోటీ ఓటమిపాలైన షబ్బీర్ అలీ అవినీతి బాగోతం గురించి ముఖ్యమంతి రేవంత్ రెడ్డి కి చెప్పడం జరిగింది.ఇప్పటి వరకు కామారెడ్డిలో ఏది జరిగిన భరించా ఇక నుండి భరించే ప్రసక్తే లేదు.ప్రభుత్వ కళాశాల ఆస్తుల విషయంలో నేను ఏమైనా అవినీతి చేసినట్టు డాక్యుమెట్స్ ప్రూఫ్స్ తో నిరూపిస్తే జిల్లా కలెక్టర్ ఉండి శాసన సభ స్పీకర్ సలహాతో నేను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పడ్డ తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డి ప్రభుత్వ కళాశాల స్థలంలో ఏర్పాటు చేయాలని నేను మా నాన్నతో అప్పటి ముఖ్యమంతి రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడినా అప్పుడు షబ్బీర్ అలీ మంత్రి హోదాలో ఉండి కూడా కామారెడ్డికి ఏమి చేయని వ్యక్తి.నేను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా.వచ్చే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తా మరోసారి సవాల్ చేశారు.మా కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో నా నిజాయితీ నిరూపించుకునేదాక ఊరుకునే ప్రసక్తే లేదు.

# ఇంటర్నేషనల్ ట్విన్స్ డే

రామారెడ్డి ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)

తల్లి గర్భం నుంచి ఒకే సమయంలో లేదా కొన్ని సెకన్ల వ్యవధిలో జన్మిస్తే వారిని కవల పిల్లలు అంటారు. ఇద్దరు మగ పిల్లలు, లేదా ఆడ పిల్లలు కావచ్చు, అరుదుగా ఒక ఆడబిడ్డ, ఒక మగబిడ్డ కావచ్చు. కవలలుగా జన్మించే పిల్లల్లో చాలా వరకు ఒకేలా ఉంటారు. శరీర నిర్మాణం, రంగు, జట్టు, ఎత్తు వంటివన్నీ దాదాపు 99 శాతం ఒకేలా ఉంటాయి. ఒకే పోలికతో ఉండే కవలలను వైద్య పరిభాషలో 'ఐడెంటికల్ ట్విన్స్' అని వేర్వేరు పోలికలతో జన్మించిన కవల పిల్లలను 'నాన్ ఐడెంటికల్ ట్విన్స్' అని పిలుస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 130 మిలియన్ల ట్విన్స్ ఉన్నారని 2006లో ఓ సర్వే ద్వారా బయటపడింది. అప్పటి నుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 22 న అంతర్జాతీయ కవలల దినోత్సవం నిర్వహించడం ప్రాచుర్యం లోకి వచ్చింది. కవలలపై ఉపోద్ఘాతం..!

పోలెండులో జన్మించిన "మోజస్, ఆరన్ విల్కాక్స" అనే కవల సోదరులు మరణించిన రోజును ప్రపంచ కవలల దినోత్సవంగా తొలిసారి 1976లో నిర్వహించారు. దీనికి ఒక కథనం కూడా ప్రచారంలో వుంది. మోజస్, ఆరస్ విల్కాక్స తాము నివసిస్తున్న ఇంటి (ఊరు) కి 'ట్విన్స్ బర్గ్' అని పేరు పెట్టుకుని ఎంతో ఆప్యాయతతో ఉండేవారు. వివాహం తరువాత తమ అనుబంధం విడిపోవద్దన్న ఆలోచనతో అక్కచెల్లెళ్ళను వివాహం చేసుకుని, రెండు కుటుంబాలు ఎంతో అనురాగంలో ఉండేవి. విచిత్రంగా ఇద్దరూ ఒకే వ్యాధితో భాధపడుతూ ఒకే రోజున (ఫిబ్రవరి 22న) మరణించారు. బింబప్రతిబింబాల మాదిరిగా ఉన్న ఈ కవలసోదరుల గౌరవార్థం ఆ నాటినుంచి ఆ కవలలు మరణించిన రోజునే కవలల దినోత్సవంగా జరుపుతున్నారు.పురుషుల్లోని ప్రత్యుత్పత్తి వ్యవస్థ నుంచి విడుదలయ్యే శుక్ర కణం మహిళల్లోని అండంతో ఫలదీకరణం చెందడం వల్లే పునరుత్పత్తి జరుగుతుందని తెలుసు. ఐతే.. ఒక్కొసారి కొన్ని ఆశ్చర్యకరమైన విషయాలు కనిపిస్తాయి. మహిళల్లో కొన్నిసార్లు రెండు అండాశయాల నుంచి రెండు అండాలు విడుదలైనప్పుడు వాటికి రెండు శుక్ర కణాలు జతకలిస్తే ఫలదీకరణ విభిన్నంగా ఉంటుంది. లేదా ఒకే అండం రెండు సార్లు విదళనం. చెందిన క్రమంలో కవల పిల్లలు జన్మిస్తారు. కవలలకు జన్మనివ్వడంలో జన్యువులు ప్రధాన పాత్ర పోషిస్తాయి. అంటే.. ఒక వంశంలో పూర్వం ఎవరైనా కవలలకు జన్మనిచ్చి ఉంటే.. ఆ వంశంలోని వారికి ఆ అవకాశం ఎక్కువగా ఉంటుంది. తల్లిదండ్రులిద్దరి వంశాల్లో 'ట్విన్స్ హిస్టరీ' ఉంటే కవలలకు జన్మనిచ్చే అవకాశం మరింత పెరుగుతుంది. 'ట్విన్స్ జీన్స్' ఉన్న మహిళలు.. 30 ఏళ్ల వయసు దాటాక గర్భం ధరిస్తే కవలలు జన్మించే అవకాశం ఎక్కువ. కానీ వాటిని గుర్తించడం కష్టం.కవలలు రూపంలో ఒకేలా..!ఉన్నా.... వారి ఫింగర్ ప్రింట్స్, కళ్లు మాత్రమే వేరేలా ఉంటాయి. కొంతమంది ట్విన్స్ ముఖ కవలికలు ఒకేలా ఉన్నా శారీరక బరువు వేర్వేరుగా ఉంటుంది. కవలల ఆకృతి మాత్రమే ఒకేలా ఉన్నా... వారి ఆలోచనలు ఒకేలా ఉండవు. కొందరు ట్విన్స్లో ఒకరు ఆరోగ్యంగా ఉంటే మరొకరు బలహీనంగా ఉండవచ్చు. అలాగే.. ఇద్దరిలో రోగ నిరోధక శక్తుల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది.

# కాటిపల్లి వర్సెస్ షబ్బీర్ అలీ

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 21.(ప్రజాజ్యోతి)

కామారెడ్డి లో ఒక్కసారిగా మొదలైన ఉద్రిక్తత ఎందుకో తెలుసా..? ఎవరికోసం ఈ అల్లర్లు ఎవరి స్వలాభం కోసం కార్యకర్తల పై ఒకరి కొకరు నోరు జారడేమే కాకుండా చేయి చేయి లేపుకునే తారాస్థాయికి చేరిన ఉద్రిక్తత ఎందుకు ఈ సాంకేతాలు ఎవరి స్వలాభం కోసం ఈ విధ్వంసం ప్రజా శ్రేయసు కోసమేనా లేక స్వలాభం కోసమా ఏ లాభాపేక్ష లేకుండా ఈ ఉద్రిక్తతకు గల కారణం ఎవరు, అంతర్గతంగా ఎవరు నడిపిస్తున్నారు.? దీనికి కర్త క్రియ ఎవరు అని ప్రశ్నించుకుంటున్నారు? గత రెండు రోజుల క్రితం సవాలపై సవాళ్లు విసురుకున్న ఇరు పార్టీ పెద్దలు అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకరిపై ఒకరు సొంతంగా తమ విభేదాలను తమపై ఉన్న ఆరోపణలను నిరూపించుకునేందుకు శిశు మందిర్ వేదికగా పిలుపునిచ్చిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, ఈ విషయంపై ప్రతిస్పందిస్తూ ప్రతిసారి సవాలుకు ప్రతి సవాలు విసురుతున్న కాంగ్రెస్ లోకల్ నేతలు అయితే ఇక్కడ ఎమ్మెల్యే పై ఆరోపణల సవాల్ పై ఎదురు సవాల్ వేస్తున్న కాంగ్రెస్ నేతలు అయితే
కాటిపల్లి వెంకటరమణారెడ్డి విసిరిన.. మాటలు కేవలం షబ్బీర్ అలీ పైనే అని పదే పదే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి చెప్తున్నారు. అయితే ఇక్కడ షబ్బీర్ అలీ ప్రస్తుత ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత అయితే ఇక్కడ షబ్బీర్ అలీ మాటలు విసరకుండానే ఎత్తుకు పై ఎత్తు సవాళ్లు విసిరి నిజా నిజాలు నిగ్గు తేల్చుకుందాం అన్నారు కాంగ్రెస్ నాయకులు. ప్రజా క్షేత్రంలో ధైర్యం ఉంటే రండి శిశు మందిర్ ప్రాంగణంలోకి అని బిజెపి నేత ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి పత్రికాముఖంగా సవాల్ విసిరిన ప్రతిస్పందనకు కాంగ్రెస్ నాయకులు ప్రతి దాడి కి పూనుకున్న వైనం కామారెడ్డి రణ రంగంగా మారుతున్న వైనం..?

నిజా నిజాలు తేల్చుకుందాం...?

కామారెడ్డి ఎమ్మెల్యే బీజేపీ నేత కాటిపల్లి వెంకటరమణారెడ్డి కాంగ్రెస్ నేతలపై గత రెండు మూడు రోజులుగా నిజా నిజాలు తేల్చుకుందాం ఎవరు దొంగలు, ఎవరు దోచుకున్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల విషయం ఎవరి ప్రమేయం ఉంది..? ఎవరు తప్పు చేశారు. అనే ధోరణిలో కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ప్రశ్నించారు.

ఇదే ధోరణి పై కాంగ్రెస్ నాయకులు..!

సవాల్ కు ప్రతి సవాలుగా కాంగ్రెస్ నాయకులు ప్రతిస్పందిస్తూ వివాదంపై చర్చలకు సిద్ధం. ఇవన్నీ తప్పులు మీరు చేయలేదా మా దగ్గర నిజానిజాలు తేల్చుకునే సత్తా మాకు ఉంది. డిగ్రీ కళాశాల ఆస్తుల విషయం పై నిజా నిజాలు ప్రజా సంక్షేమంలో తేల్చుకుందాం మేము కూడా సిద్ధమే ఎప్పుడు అంటే అప్పుడు మా నాయకుడితో చర్చిద్దాం చర్చలకు సిద్ధం ప్రజా యుద్ధానికి మేము రెడీ అని సవాల్ విసిరిన కాంగ్రెస్ నాయకులు

శిశు మందిర్ వేదికగా..!

కామారెడ్డి ఎమ్మెల్యే శుక్రవారం నిజా నిజాలు తేల్చుకుందాం చర్చలకు రండి మీరు వస్తారా మమ్మల్ని రమ్మంటారా? ఎక్కడికి రమ్మంటే అక్కడికి సిద్ధంగా ఉన్నాం. మీరు సిద్ధంగా ఉన్నారా ఉంటే చెప్పండి సమయం మీరు చెప్తారా మమ్మల్ని చెప్పమంటారా..? అనే సవాలు విసిరిన సందర్భం ఒకసారిగా ఉద్రిక్తతకు దారితీసింది.

రెచ్చిపోయిన నాయకులు..?

ఒక్కసారిగా శనివారం ఉదయం కామారెడ్డి ఉద్రిక్తతకు దారితీసింది. కాంగ్రెస్ నాయకుడు సీనియర్ నేత జిల్లా ఉపాధ్యక్షుడు గీ రెడ్డి మహేందర్ రెడ్డి కారుతో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రాంగణానికి వెళ్తున్న సందర్భంగా ఒక్కసారిగా బిజెపి నేతలు కార్యకర్తలు అడ్డుకున్నారు. ఇదే క్రమంలో కార్యకర్తలు కోపోద్రికులై ఒకరికి ఒకరు నోరు జారుకుని , చేయి చేయి చేసుకునే స్థితికి చేరుకున్న వైనం ఇదే క్రమంలో కారును బోల్తా కొట్టి ఇరుపాటి నాయకులు సమన్వయం కోల్పోయి రెచ్చిపోయారు. ఒకరికి ఒకరు పై చేయి చేసుకుంటూ ఒకరికొకరు దురుసుగా మాట్లాడుతూ ఉండగా పోలీసులు కలగజేసుకొని అక్కడ జరిగిన పరిసరాలను అడ్డుకున్నారు. శాంతి భద్రతల కట్టుదిట్టమైన వాతావరణాన్ని, అదేవిధంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సుస్థిరమైన వాతావరణాన్ని కల్పించేందుకు కష్టపడిన పోలీస్ సిబ్బంది.

బడా నేతలు క్యా హాయ్..?

ఇంత జరుగుతున్న ఒక్కరు కూడా ఏ రాజకీయ నాయకులు స్పందించిన దాఖలాలు ఎక్కడ..? ఇరు పార్టీల మధ్య అగ్గి రగులుతున్న వైనం ఒక్కసారిగా కామారెడ్డిలో రగులుతుంది. ఈ విషయంపై కొందరు బడా నేతలు నోరు మెదపకుండా గుట్టు చప్పుడు కాకుండా కామారెడ్డికి చేరుకోవడానికి ప్రయత్నం చేయగా బిక్కునూరు టోల్ ప్లాజా వద్ద అదేవిధంగా జిల్లా కేంద్రానికి నలు వైపులా పోలీసు బలగాలతో ఎవరిని కూడా కామారెడ్డి లోకి రానివ్వకుండా ఎక్కడికి అక్కడ అరెస్టు లు చేశారు అని సమాచారం. ఇంకా జరుగుతున్న కాటిపల్లి వెంకటరమణారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి పత్రిక ముఖంగా మాట్లాడిన మాటలు ఎవరు రాకండి ఎవరు గొడవలు చేయొద్దు ఎవరు రాజకీయ జోక్యం చేసుకోకూడదు ఈ వివాదంపై అందరు దూరంగా ఉండాలి. నన్ను హౌస్ అరెస్ట్ చేశారు. కావున నాపై దయవుంచి ఎవరు కూడా వివాదానికి పూనుకోవద్దని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ నేత కార్యకర్తలకు స్పందించిన సమాచారం ఎక్కడ..? సమాచారమే లేదు అని ఆ పార్టీ వర్గం నేతలు చర్చించుకుంటున్నారు?

కట్టుదిట్టమైన శాంతిభద్రతలు..!

కామారెడ్డిలో చిరారేగిన వివాదాస్పదాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజా శ్రేయస్సు కొరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రక్షణ శాఖ అప్రమత్తమై కామారెడ్డిలో అల్లర్లు జరగకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నానా ప్రయత్నాలు చేశారు. అయినా కూడా కార్యకర్తలు కోపోద్రికులై వివాదాన్ని పెద్దగా చేశారు. ఈ వివాదం పై పోలీసులు స్పందిస్తూ తక్షణమే శాంతి భద్రతను దృష్టిలో పెట్టుకొని కొందరిని హౌస్ అరెస్టు చేయడం మరికొందరిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సమాచారం. ఏది ఏమైనా అప్పటికి కామారెడ్డిలో శాంతిభద్రతలు శాంతియుతంగా ఉండాలని ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని అల్లర్లు జరగకుండా సుస్థిర కామారెడ్డిగా మారాలని మేధావి వర్గం భావిస్తోంది.

# కామారెడ్డి మండలంలో నూతన సర్పంచుల ఐదు రోజుల శిక్షణ విజయవంతం





**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి**

కామారెడ్డి: కామారెడ్డి మండలం పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు నిర్వహించిన ఐదు రోజుల సమగ్ర శిక్షణ కార్యక్రమం ముగింపు రోజు ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమం గ్రామ పాలనలో నూతన దిశానిర్దేశం కల్పించేలా సాగింది.గ్రామ సర్పంచులు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేయాలనే ఉద్దేశంతో ఈ శిక్షణను ప్రత్యేకంగా రూపొందించారు. గ్రామాభివృద్ధి ప్రణాళికల సిద్ధం, గ్రామ సభల సమర్థవంతమైన నిర్వహణ, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగంలో పారదర్శకత, గ్రామ ఖాతాల నిర్వహణ, సామాజిక ఆడిట్ విధానం, శుచిత్వ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, తాగునీటి సమస్యల పరిష్కారం, రహదారి--విద్యుత్ సదుపాయాల మెరుగుదల, పాఠశాలలు--అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ వంటి అనేక అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.శిక్షణలో భాగంగా సర్పంచులు తమ గ్రామాలలో ఎదురవుతున్న సమస్యలను వివరించి, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. అనుభవజ్ఞులైన ట్రైనింగ్ సిబ్బంది గ్రామ స్థాయిలో సమన్వయం, ప్రజల భాగస్వామ్యం, యువత పాత్ర, మహిళల భాగస్వామ్యం వంటి అంశాల ప్రాధాన్యతను వివరించారు. డిజిటల్ సేవల వినియోగం, ఆన్‌లైన్ నమోదు విధానాలు, పంచాయతీ పరిపాలనలో సాంకేతికత వినియోగంపై కూడా ప్రత్యేక సెషన్లు నిర్వహించారు.ముగింపు కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం సర్పంచులు దృఢ సంకల్పంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా మంచి పరిపాలన సాధ్యమవుతుందని సూచించారు. శిక్షణ పొందిన సర్పంచులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం తమ బాధ్యతలను మరింత స్పష్టంగా అర్థం చేసుకునేలా చేసిందని, గ్రామాభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు.శిక్షణ విజయవంతంగా పూర్తిచేసిన సర్పంచులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మండల ఎంపీడీవోలు, ఎంపీలు, ట్రైనింగ్ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.గ్రామాల అభివృద్ధికి ఈ శిక్షణ కీలకమవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాల సేవాలో భీర్కూర్ లయన్స్..

**క్వింటాల్ బియ్యం, 4500రూపాయల ఉచిత మందులు పంపిణీ**



**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)**

పోతంగల్ మండలం సుంకీని గ్రామం నుండి వయా భీర్కూర్ మీదుగా యాదద్రి జిల్లా లో గల కొలనుపాక (చండీ కాంబా సహిత సోమేశ్వర స్వామి క్షేత్రం) కి సుమారు 250 కి.మి దూరం మహాపాదయత్ర గా వెళ్తున్నా 300 మంది భక్తులకు వారికి ఇమ్యునిట్ కొరకు వివిధ రకాల ఆరోగ్య సమస్యలు వచ్చి ఇబ్బంది పడకుండా ఉండటానికి భీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక్క క్వింటాల్ బియ్యం మరియు సుమారు 4500 రూపాయల ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలె రమేష్, ట్రెజరార్ మేకల గాలయ్య ,సీనియర్ లయన్స్ కొట్టూరి హోన్మాండ్లు మరియు లింగయత్ సమాజ్ భీర్కూర్ అధ్యక్షులు మారుతి పటేల్ , యోగి పటేల్,ఆనంద్ పటేల్,కొల్లూరు సర్పంచ్ సంపత్ పటేల్ ,గ్రామ యువకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాన్సువాడ ఘటనపై 12 మంది అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

## - పట్టణంలో పరిస్థితి ప్రశాంతం

## మతసామరస్యానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవు

## సోషల్ మీడియాపై ' పోలీస్ డేగకన్ను'

## - జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర



కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 21. (ప్రజాజ్యోతి)

శుక్రవారం రిలియన్స్ మార్ట్ వద్ద జరిగిన సంఘటనతో పాటు ఒక పోలీసు కానిస్టేబుల్ గాయపడిన ఘటనపై ఇప్పటికే కేసులు నమోదు చేసి, దర్యాప్తు వేగంగా కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ ఘటనలో పాల్గొన్న వారిలో 12 మందిని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరిచాం, పరారీలో ఉన్న మిగిలిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఎవరూ చట్టం నుండి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర స్పష్టం చేశారు.ఒక చిన్న సంఘటనను ఆధారంగా చేసుకుని కొందరు గుంపులుగా ఏర్పడి, శాంతియుతంగా ఉన్న పట్టణంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని, గుంపులలో కొందరు రాళ్లు విసరడం వలన గాయాలు సంభవించాయని ఎస్పీ చెప్పారు. ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని ఆయన హెచ్చరించారు. ఇకపై ఎవరైనా మతవిద్వేషాలను ప్రేరేపించేలా లేదా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునేలా ప్రవర్తించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని, విద్వేషాలను ప్రేరేపించే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతారని తేల్చి చెప్పారు.బాన్సువాడ పట్టణంలో ప్రస్తుతం పూర్తిగా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా తమ దైనందిన కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ లో మతవిద్వేషాలను రెచ్చగొట్టే ఆడియోలు, వీడియోలు లేదా సందేశాలను పోస్ట్ చేయడం, షేర్ చేయడం, అలాగే వాట్సాప్ గ్రూప్ నిర్వాహకులను బాధ్యులుగా పరిగణిస్తూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు అసత్య ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి మత సామరస్యాన్ని కాపాడాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపుగత కొన్ని రోజులుగా కామారెడ్డి ప్రాంతంలో కాంగ్రెస్ మరియు బీజేపీ నాయకుల మధ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు శిశు మందిర్ భూముల విషయంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు జరిగాయి.

ఈ నేపథ్యంలో, శనివారం ఉదయం 11 గంటల సమయంలో పోసానిపేట గ్రామానికి చెందిన గిరెడ్డి మహేందర్ రెడ్డి (టాటా పంచ్, నంబర్ టీఎస్ 07జ 5826) కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వైపు అతివేగంగా కారు నడుపుతూ, పోలీస్ సిబ్బంది ఆపడానికి ప్రయత్నించినప్పటికీ తన కారు ఆపకుండా వెళ్లడం జరిగింది.కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించబడింది. పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించి, నేరస్థుడైన గిరెడ్డి మహేందర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇట్టి నిందితుడు గతంలో కూడా క్రిమినల్ కేసుల్లో పాల్గొన్నట్టు పోలీసులు గుర్తించారు.

## ముగిసిన సర్పంచుల శిక్షణ



**సదాశివనగర్ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)**

గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచులు పాలనపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలనే సంకల్పంతో సదాశివనగర్ మండలంలోని గ్రామాల సర్పంచులు కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన శిక్షణ తరగతులు ముగిసాయి. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ పాలనలో సర్పంచుల పాత్ర కీలకమైందని, ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను తాము సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుటామన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకుని పర్యవేక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా బాన్సువాడ బంద్

బాన్సువాడ ఆర్ సి ఫిబ్రవరి 21(ప్రజా జ్యోతి)

బాన్సువాడ పట్టణంలో శుక్రవారం సాయంత్రం రిలయన్స్ మార్ట్ వద్ద ఇరువర్గాల మధ్య చోటు చేసుకున్న గొడవ బంద్ కు దారి తీసింది. రాత్రి ఒక వర్గానికి చెందిన వ్యక్తులు మరో వర్గంపై రాళ్లు విసరడంతో పలువురికి గాయాలయ్యాయి. పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘటనకు నిరసనగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో శనివారం బాన్సువాడ బంద్‌కు పిలుపునిచ్చారు. బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, సున్నిత ప్రాంతాల్లో పోలీసులు మోహరించారు.

ప్రస్తుతం పట్టణంలో 144 సెక్షన్ అమల్లో ఉంది. ప్రజలు గుంపులుగా చేరకుండా అధికారులు సూచనలు జారీ చేశారు. దుకాణ సముదాయాలు, పెట్రోల్ బంకులు, సినిమా హాళ్లు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నాయి. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ప్రజలు శాంతిని కాపాడాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.



## ఫ్యూజన్ కు వ్యతిరేక గళం

**-- రసాయన పరిశ్రమ అనుమతుల పై వ్యతిరేకత**
**-- పరిశ్రమలు వద్దు వ్యవసాయమే ముద్దు**
**-- సామాన్యుడి ప్రాణాలకు విలువనివ్వండి**

కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 21 బిక్కనూరు (ప్రజాజ్యోతి)

భిక్కనూరు మండలంలోని సిద్ధ రామేశ్వర నగర్ వాసులు శనివారం రోజున ఫ్యూజన్ పరిశ్రమకు వ్యతిరేకంగా సర్పంచ్ జనగామ రాణి శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజంపేట రాజు, వార్డు సభ్యులు కలిసి ఫ్యూజన్ పరిశ్రమ అనుమతులకు వ్యతిరేకంగా తీర్మాన పత్రాన్ని సెక్రటరీ అఖిలకు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా తహసిల్దార్ సునీత దేవి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజ్ కిరణ్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్,లకు పరిశ్రమకు వ్యతిరేకంగా వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.



## బిజెపి మండల శాఖ ప్రెస్ మీట్

కామారెడ్డి ఆర్ సి ఫిబ్రవరి 21 బిక్కనూరు (ప్రజా జ్యోతి)

భిక్కనూరు పట్టణంలో శనివారం 11 గంటల సమయంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ మాట్లాడుతూ... శుక్రవారం రోజు కొంతమంది కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ ద్వారా కామారెడ్డి జిల్లా ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణ రెడ్డి నీ అనుచితమైన వ్యాఖ్యలు చేయడం జరిగింది. వారి మాటలను ఖండిస్తూ, ఎమ్మెల్యే అంటే దారిన పోయే వాడికి ఇచ్చే హోదా కాదని, ఎమ్మెల్యే టికెట్ కన్ఫామ్ కాకముందే, కామారెడ్డి జిల్లా మాస్టర్ ప్లాన్ విషయంలో, డ్వాక్రా మహిళల పావలా రుణాల మంజూరు విషయంలో, కుల సంఘాల బలోపేతానికి, ప్రాచీన దేవాలయాలకు పునర్వైభవం తెచ్చి విషయంలో ప్రజలతో మమేకమై మనలో ఒకడిగా గెలుపును సాధించుకున్నాడు. అలాంటి నాయకున్ని పట్టుకొని మాట్లాడుతుంటే ఇష్టం వచ్చినట్టు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతుంటే బిజెపి కార్యకర్తలు, నాయకులు గాజులు వేసుకోలేదని స్పష్టం చేశాడు. ఢీ అంటే ఢీఅనే విధంగా బిజెపి కార్యకర్తలు రగిలిపోతున్నారన్నారు అన్నాడు. ఎవరూ పుట్టుకతోనే రాజకీయ అరంగేట్రం చేయాలని సమయానుసారం, పరిస్థితుల దృష్ట్యా



రాజకీయ మెలకువలు నేర్చుకొని నిలదొక్కుకుంటారని స్పష్టం చేశారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు పక్కనపెట్టి ప్రజా సంక్షేమం పైన దృష్టి పెట్టాలని, ప్రజల కొరకు ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తొడ కొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. వీటన్నింటినీ పక్కకు పెట్టి ఎమ్మెల్యే పై నోరు పారేసుకుంటే యుద్ధ వాతావరణం నెలకొంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అఖ్లెల్లి తిరుమలేష్, పొన్నాల రంజిత్ కుమార్, జిల్లా కోశాధికారి రెడ్డి గారి రమేష్ రెడ్డి, పిట్ల రాజయ్య, పైడి రాజశేఖర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గొల్లపల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాయిలో అంగన్వాడి కేంద్రాల తనిఖీ

**- పిల్లల ఎత్తు, బరువు కొలతలు పరిశీలన**






**కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలోని రెండు అంగన్వాడి కేంద్రాలను ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో అమలు అవుతున్న పోషకాహార పథకాలు, హాజరు నమోదు, ఆరోగ్య రికార్డులను పరిశీలించారు.ప్రత్యేకంగా చిన్నారుల ఆరోగ్య స్థితిగతులపై దృష్టి సారిస్తూ పిల్లల ఎత్తు, బరువులను కొలిపించారు. వయస్సుకు అనుగుణంగా వారి పెరుగుదల ఉందా లేదా అనే అంశంపై వివరాలు తెలుసుకుని, తక్కువ బరువు ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అవసరమైన వారికి పోషకాహారం సక్రమంగా అందించాలని ఆదేశించారు.

అంగన్వాడి టీచర్లు లక్ష్మి, రేఖలతో మాట్లాడిన సూపర్వైజర్ పద్మజ కేంద్ర పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. తరగతి గదులు, వంటశాల, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.విజిట్‌లు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి చేరేలా కృషి చేయాలని సూపర్వైజర్ పద్మజ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మి, రేఖ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సభలో ఫ్యూజన్ పై వ్యతిరేక తీర్మానం

**- సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ**
**- రసాయన పరిశ్రమకు కూతవేటు దూరంలో గ్రామాలు**
**- విషవాయువులను పిలిచి మంచాన పడుతున్న జనం**
**- పరిశ్రమకు వ్యతిరేకంగా కొరడా జులిపించిన పెద్ద మల్లారెడ్డి గ్రామం**

**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 21 బిక్కనూరు (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో శనివారం రోజు గ్రామ సర్పంచ్ కోడూరు సాయి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఇందులో భాగంగా ఫ్యూజన్ పరిశ్రమను గురించి ప్రస్తావించారు. పరిశ్రమకు కూతవేటు దూరంలో పెద్ద మల్లారెడ్డి గ్రామం ఉందని, పరిశ్రమ నుండి వెలువడే విషపు వాయువుల వల్ల వాతావరణ కాలుష్యంతో దుర్వాసన భరించలేకున్నామని, దీని ద్వారా ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. గతంలో ఎంఎస్ఎన్ పరిశ్రమకు అనుమతులను ఇచ్చి మోసపోయామని, ఈ పరిశ్రమ కారణంగా ఈరోజు నీళ్లు తాగే పరిస్థితి లేదన్నారు. అదేవిధంగా వ్యవసాయ భావుల వద్ద నీటి రంగు మారిందని



తెలిపారు. పెద్ద మల్లారెడ్డి గ్రామమే కాకుండా పరిసర గ్రామాలు కూడా కాలుష్యపు కోరల్లో చిక్కుకోకుండా కాపాడాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. కాబట్టి భావితరాల భవిష్యత్తు కోసం పరిశ్రమపై వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

## నూతన సర్పంచులకు శిక్షణ పూర్తి - సర్టిఫికెట్లు ప్రదానం

**రాజంపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలానికి చెందిన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ఐదు రోజులపాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం శనివారంతో విజయవంతంగా ముగిసింది. శిక్షణ అనంతరం సర్పంచులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచుల విధులు, బాధ్యతలు, గ్రామాభివృద్ధిలో వారి పాత్ర, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విధానం వంటి అంశాలపై అధికారులు సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా 2018 పంచాయతీరాజ్ చట్టాలపై వివరంగా చర్చించి, గ్రామ పంచాయతీ పరిపాలనలో అనుసరించాల్సిన నిబంధనలు, ఆర్థిక వ్యవహారాల నిర్వహణ, గ్రామ సభల ప్రాముఖ్యత తదితర అంశాలను వివరించారు. గ్రామ స్థాయిలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని సర్పంచులు తెలిపారు. శిక్షణ ద్వారా గ్రామాభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా, బాధ్యతాయుతంగా అమలు చేయడానికి కావలసిన మార్గదర్శకాలు లభించాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా అధికారులు సర్పంచులకు శిక్షణ పూర్తి చేసినందుకు సర్టిఫికెట్లు అందజేసి, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.



## అంగన్వాడీలు, పాఠశాలపై తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ

**రాజంపేట ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలోని నంబర్--04 అంగన్వాడి కేంద్రం, హరిజనవాడ అంగన్వాడి కేంద్రం మరియు జడ్పీహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలను తహసీల్దార్ జానకి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు, పౌష్టికాహార నాణ్యత, రికార్డుల నిర్వహణను ఆమె పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న భోజనం, గుడ్లు, పాలు తదితర ఆహార పదార్థాల నిల్వలను తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్లలో నమోదు చేసిన పిల్లలు, గర్భిణీల వివరాలను సైతం పరిశీలించి, సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తాగునీటి సదుపాయం, టాయిలెట్ల నిర్వహణ, పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి రూ.16 లక్షల విరాళం

**గాంధారి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలం గుర్జాల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి బస్సీ తాన్ సింగ్ నాయక్ తన పార్టీ తరఫున రూ.16,00,000 (పదహారు లక్షల రూపాయలు) విరాళంగా అందజేశారు.ఆలయ అభివృద్ధి మరియు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షిస్తూ ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని, ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.గుర్జాల్ తాండ గ్రామ ప్రజల పక్షాన బస్సీ తాన్ సింగ్ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలలో మక్కలు అమ్మి రైతుల పరేషాన్

**రెండు నెలలు దాటిన మక్కల పైసలు పడతలే..**

**సమయానికి రాక రైతులకు ఇబ్బందులు**

**వెంటనే విడుదల చేయాలి**

**సదాశివనగర్ ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)**

దళారులను నమ్మితే మోసపోతామని భావించిన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మక్కలను విక్రయించారు. రెండు నెలలు దాటిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని సింగిల్ విండోల ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేసింది. రైతుల మక్కలకు సంబంధించి డబ్బులు వెంటనే విడుదల చేయాలని ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని మూడు నెలల క్రితం సింగిల్ విండోల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మొక్కజొన్న పంటలు కొనుగోలు చేశారు. పంటలు కొనుగోలు చేసి రెండు నెలలు గడిచినప్పటికీ ఇంతవరకు రైతులకు డబ్బులు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటల డబ్బులు వస్తే రబ్బీకి పెట్టుబడికి ఉపయోగపడతాయని ఆశించిన రైతులకు నిరాశ ఎదురయింది. ఒకపక్క ఆసంగి రైతుబంధు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు పండించిన పంటలు కొనుగోలు చేసి కూడా డబ్బులు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మాటలు తప్ప చేతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిందన్నారు. మండలంలోని నాలుగు సింగిల్ విండోల




ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేశారు. ఒక్క ఉత్తునూరు సొసైటీ లోనే దాదాపు 60 వేల క్వింటాళ్ల పైచిలుకు మొక్కజొన్నకు డబ్బులు రావాల్సి ఉందన్నారు. అలాగే పద్మాజివాడి సింగిల్ విండోలో 50వేల క్వింటాలకు డబ్బులు రావాల్సిందన్నారు. అలాగే మిగతా సొసైటీలలో కూడా పెద్ద ఎత్తున రైతులకు డబ్బులు ప్రభుత్వం చెల్లించవలసి ఉందన్నారు. కష్టపడి పండించిన మొక్కజొన్నను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు ఇవ్వక రైతుల ఇబ్బందులు పాలు చేస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.
రైతులకు మేలు చేయవలసిన ప్రభుత్వమే డబ్బులు ఇవ్వక సతాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా వెంటనే డబ్బులు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మాజీ అధ్యక్షుడు నర్సారెడ్డి, మండల మైనార్టీ నాయకుడు దస్తగిరి, ముడేగాం టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, భూశిరెడ్డి, రాజయ్య, వజ్జే పల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన దుబ్బాక శంకర్‌కు గౌరవ అధ్యక్ష పదవి

**టీజీపీఏ కామారెడ్డి జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహణ**

**గురుకుల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక**

**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 21 ప్రజా జ్యోతి**

ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన దుబ్బాక శంకర్ అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలను నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. సామాజిక, విద్యా రంగాల్లో తన కృషితో ముందుకు సాగుతున్న ఆయనకు టీజీపీఏ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్ష పదవి లభించడం గ్రామ ప్రజలకు గర్వకారణమైంది.
టీజీపీఏ కామారెడ్డి జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా కమిటీ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో ముఖ్యంగా గురుకుల పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సవివర చర్చ జరిగింది. విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత, హాస్టల్ వసతులు, మంచినీటి సరఫరా, వైద్య సదుపాయాలు, భద్రతా అంశాలు, ఉపాధ్యాయుల కొరత, పాఠ్యపుస్తకాల సరఫరా వంటి పలు కీలక అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.
సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గురుకుల విద్యార్థులు రాష్ట్ర భవిష్యత్తుకు పునాది వంటివారని పేర్కొన్నారు. వారి అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో చర్చించి, త్వరితగతిన నివేదిక సమర్పించాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సుధాకర్ అధ్యక్షత వహించారు. గౌరవ అధ్యక్షులుగా దుబ్బాక శంకర్ పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థుల సంక్షేమం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అట్కారి బబ్లు, నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి భూంపల్లి బాల్ రాజు,



ఆర్గనైజింగ్ సెక్రటరీ కొత్తూరి రాజేశ్వర్, అసిస్టెంట్ సహాయక కార్యదర్శి సుంకరి రాజు, ట్రెజరర్ బస సాయిలు, కార్యనిర్వాహక సభ్యులు రవి తదితరులు పాల్గొన్నారు. దుబ్బాక శంకర్ మాట్లాడుతూ, "గురుకులాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యతో పాటు సమగ్ర అభివృద్ధి సాధించాలి. వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంఘం తరఫున కృషి చేస్తాం" అని అన్నారు. సమావేశం అనంతరం సభ్యులు ఏకగ్రీవంగా విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తీర్మానించారు. ఇస్రోజీవాడి గ్రామానికి చెందిన వ్యక్తి జిల్లా స్థాయిలో సేవలందించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నిరాశ నిస్పృహలో యువత

**-వ్యసనాలకు బానిసలై మానసిక ఆందోళనల్లో**

**- అనాఆలోచనతో జీవితాలు ఆగం**

**- సరైన ఉపాధి కల్పనలు లేక పెడదారి పడుతున్న యువత**

**-అవసరానికి డబ్బు లేక బెట్టింగులు, వ్యసనాలకు బానిసలుగా**

**- చిన్న చిన్న సంతోషాల కోసం కన్నవారికి శోకం మిగులుస్తున్నారు**



**కామారెడ్డి (ఆర్ సి)ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)**

ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక, చిన్న చిన్న అవసరాలకు డబ్బు సమకూరక పెడదారి పడుతున్న వైనం. కామారెడ్డి జిల్లాలో యువత వ్యసనాలకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చదువుకొని, తెలివితేటలు ఉన్న యువకులు సైతం నిరాశ నిస్పృహల్లో మునిగి భావితరాలకు ఆదర్శంగా ఉండాల్సిన యువత తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. కాబట్టి ప్రభుత్వం యువత కొరకై ప్రత్యేకమైన కౌన్సిలింగ్ ఇచ్చి ఉపాధి అవకాశాలను రెట్టింపు చేసి, అన్ని రంగాల్లో రాణించే విధంగా చర్యలు తీసుకోవాలని మేధావులు కోరుకుంటున్నారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**రామారెడ్డి ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని గిద్ద ఉన్నత పాఠశాలలో మండల స్థాయి వేమన శతక పద్యలేఖన పోటీలకు ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి రాజు, మండల విద్యాశాఖ అధికారి ఆనంద్రావు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఆనంద్,స్థానిక పాటశాల ప్రదానోపాద్యయులు కన్నయ్య హాజరయ్యారు. మండల స్థాయి పోటీలలో జూనియర్స్ విభాగంలో గిద్ద ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.భావన కు ప్రథమ స్థానం, తేజస్వీ మద్దికుంటకు ద్వితీయ స్థానం, సీనియర్స్ విభాగంలో గిద్ద పాఠశాల విద్యార్థినిలు ప్రథమ స్థానం సంయుక్తశీగా గంగోత్రి,శ్రుజన అలాగే ద్వితీయ స్థానం విష్ణువర్ధన్ పోసానిపెట్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రశంసాపత్రం మరియు మేమోశీటోలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొగుళ్ల సరిత శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజు, ప్రవీణ్ గౌడ్, ఏ ఏ పీ ఎస్ ఛైర్మెన్ భాగ్యలక్ష్మీ, గిద్ద పాఠశాల ఉపద్యాయులు మరియు స్థానిక ప్రజా ప్రతినితులు పాల్గొన్నారు.




## బంజార శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు గాంధారిలో ఏర్పాట్లు

**గాంధారి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)**

బంజారల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా గాంధారి మండల కేంద్రంలో భవ్య కార్యక్రమాలకు ఏర్పాట్లు చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 23, 2026 సోమవారం ఉదయం 10:00 గంటలకు జై భవాని--జై సేవాలాల్ మహారాజ్ మందిరం వద్ద భోగ్ బండర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సేవాలాల్ చౌరస్తా నుండి మారుతి ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం మారుతి ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమానికి తాజా, మాజీ ఎల్లారెడ్డి నియోజకవర్గ నాయకులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, చైర్మన్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, డైరెక్టర్లు, తండా నాయకులు, కార్బరీలు, దౌవ్ మందిర్ పూజారులు, ఆలయ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గాంధారి ఆలయ కమిటీ చైర్మన్, మాజీ జెడ్పీటీసీ శంకర్ నాయక్, వసంతరావు (ఆలయ కమిటీ వైస్ చైర్మన్), సర్పంచ్ మీట్య నాయక్, నాగ్లూర్ సర్పంచ్ సంతోష్ నాయక్, గొల్లడి సర్పంచ్ గణేష్, రామ్ లక్ష్మణ్ పల్లి అనిల్, పిస్కూల్ గుట్ట సర్పంచ్ రాములు, సోమ్లా నాయక్ తండ సర్పంచ్ సంతోష్, ఎల్లారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సర్దార్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కేకే రవి, అధ్యక్షుడు జగ్మల్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ సక్రమ్ నాయక్, గాంధారి మండల బంజారా అధ్యక్షుడు యూత్ సూర్య, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు పరశు రామ్, శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు మోతిలాల్, మాజీ అధ్యక్షులు శంకర్, బాలకృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి గాబర్ సింగ్, సీనియర్ బంజారా నాయకులు గంగారాం, గణేష్, ఏఐబిఎస్ఎస్ అధ్యక్షుడు బొట్టు మోతిరాం నాయక్, ప్రధాన కార్యదర్శి దశ్రత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల నాయకులు, బంజారా ప్రజలు సహకరించాలని కోరారు.



# అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను తిప్పికొడదాం

## – రెడ్ బుక్ డే'లో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు పిలుపు

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 21. (ప్రజాజ్యోతి)

1848 ఫిబ్రవరి 21న కార్ల్ మార్క్స్, ఫ్రెడ్రిచ్ ఏంగెల్స్ రచించిన అజరామర గ్రంథం కమ్యూనిస్ట్ మేనిఫెస్టో ప్రచురితమైన రోజును పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 'రెడ్ బుక్ డే' వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్ రాములు పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా వెంకట్ రాములు మాట్లాడుతూ సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటానికి, ప్రపంచ ప్రజల విముక్తికి కమ్యూనిస్ట్ మేనిఫెస్టో నేటికీ దిక్సూచిలా నిలుస్తోందని, సోషలిజమే ప్రపంచానికి ఏకైక మార్గమని పేర్కొన్నారు. వెనిజులా తన చమురు సంపదను కార్పొరేట్లకు అప్పగించకుండా, జాతీయం చేసి ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తుండటంతో అమెరికా చమురు క్షేత్రాల స్వాధీనానికి పాల్పడుతోందని విమర్శించారు. 'ఆర్థిక ఆంక్షలు' అనే ఆయుధంతో వివిధ దేశాల ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తోందని మండిపడ్డారు. తన ఆయుధ వ్యాపారాన్ని పెంచుకోవడానికి, డాలర్ విలువను కాపాడుకోవడానికి అమెరికా మధ్యప్రాచ్య దేశాల్లో అశాంతిని రేపుతోందని, అణ్వాయుధాల పేరుతో ఇరాన్ సార్వభౌమాధికారంపై దాడికి సిద్ధమవ్వడం అంతర్జాతీయ శాంతికి విఘాతమని హెచ్చరించారు. గతంలో లాగా అమెరికా చెప్పిందే వేదం అన్నట్లుగా ఇప్పుడు ప్రపంచం లేదని, రష్యా, చైనా వంటి దేశాలు అమెరికా ఆధిపత్యాన్ని గట్టిగా ప్రతిఘటిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది చిన్న దేశాల స్వతంత్రతకు శుభపరిణామమని తెలిపారు. బ్రిటిష్ వారిని తరిమికొట్టిన ఘన



చరిత్ర కలిగిన భారతదేశం, నేడు ప్రధాని మోదీ నాయకత్వంలో అమెరికాకు ఒక జూనియర్ పార్ట్నర్ గా మారిపోవడం సిగ్గుచేటని విమర్శించారు. విదేశాంగ విధానం స్వయంప్రతిపత్తిని కోల్పోవడం వల్ల దేశ ప్రతిష్ట మసకబారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ 'రెడ్ బుక్ డే' సందర్భంగా ప్రతి ఒక్కరూ అభ్యుదయ సాహిత్య పఠనం ద్వారా చైతన్యాన్ని పెంపొందించుకోవాలని, అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న అంతర్జాతీయ పోరాటాలకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతీ రామ్ నాయక్ కొత్త నరసింహులు జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ కుమార్ రేణుక మోహన్ దశరథ్ సత్యం లక్ష్మణ్ రాములు శ్రీనివాస్ జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధారిలో ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కళ్యాణ మహోత్సవాలు



గాంధారి, ఫిబ్రవరి 21 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి మరియు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో కళ్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 21 నుండి 24వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరగనున్నట్లు స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్ యాదవ్ తెలిపారు. ఫిబ్రవరి 21న ఉదయం 11.30 గంటలకు నిత్య పూజలు ప్రారంభమై, మేళతాళాలతో గంగకు పోవడం, గంగాభోగం, ఒగ్గు కథ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 22న ఉదయం 8 గంటలకు ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం 12 గంటలకు పుట్టకు పోవడం, మధ్యాహ్నం 2 గంటలకు సుంకు బియ్యం పట్టడం, సాయంత్రం 6 గంటలకు బోనాల కార్యక్రమం మరియు గుడి కథ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 23న ఉదయం 8 గంటలకు ప్రత్యేక పూజల అనంతరం ఉదయం 10.30 గంటలకు శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. అనంతరం అగ్ని గుండాల కార్యక్రమం నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 24న ఉదయం 8 గంటలకు శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జమదగ్ని కళ్యాణం, ఒగ్గు కథా కార్యక్రమాలతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ ఉత్సవాలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని సర్పంచ్ మమ్మాయి రేణుక--సంజీవ్ యాదవ్ కోరారు. కార్యక్రమం విజయవంతానికి గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# డోంగ్లీ మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం



## ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చేతుల మీదుగా శంకుస్థాపనలు, పంచాయతీ భవనాల ప్రారంభోత్సవాలు

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 21

డోంగ్లీ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శనివారం రోజు మండల కేంద్రంతో పాటు సిర్పూర్, పెద్ద టాక్లి, చిన్న టాక్లి, లింబూర్, ఇలేగావ్, మొఘ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, గ్రామ పంచాయతీ భవనాలను ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రామాల్లో చేపట్టనున్న రహదారులు, మురుగు కాల్వలు, తాగునీటి సదుపాయాలు, పంచాయతీ భవనాల నిర్మాణం వంటి పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల సమగ్రాభివృద్ధే తమ



ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా నిరంతర కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాలు పట్టణాల సరసన అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానన్ దేశాయ్ మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ చాంద్ పటేల్ దిన్ దయాళ్ శివారెడ్డి విలాస్ సంగ్రామ్ పటేల్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 21

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఈరోజు డోంగ్లి తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చేతుల మీదుగా మొత్తం 20 చెక్కులు లబ్ధిదారులకు అందజేయబడ్డాయి. ఇందులో కళ్యాణ లక్ష్మి పథకానికి సంబంధించిన 18 చెక్కులు, షాదీ ముబారక్ పథకానికి చెందిన 2 చెక్కులు ఉన్నాయి.

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజానన్ దేశాయ్ సర్పంచులు, మండల అధ్యక్షులు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ రవికుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబా, జీపీఓలు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# దేవునిపల్లిలో చైన్ స్నాచింగ్ ఘటన కలకలం

కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి):

కామారెడ్డి మండలం పరిధిలోని దేవునిపల్లి మెయిన్ రోడ్డుపై శనివారం చైన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. బైక్‌పై ప్రయాణిస్తున్న ఓ మహిళ మెడలో ఉన్న బంగారు చైన్‌ను ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మరో బైక్‌పై వచ్చి లాగి తీసుకెళ్లినట్లు సమాచారం.

ఘటన విషయం తెలుసుకున్న వెంటనే దేవునిపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామన్, ఎస్సై రంజిత్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధిత మహిళ నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

దొంగలను పట్టుకునేందుకు పోలీసులు మెయిన్ రోడ్డుతో పాటు పరిసర ప్రాంతాల్లో బైక్ తనిఖీలు ముమ్మరం చేశారు. సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తూ నిందితుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం.

ఈ ఘటనతో గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో పోలీసులు పహారా బలపరచాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పోలీసులు త్వరలోనే నిందితులను అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.



# ఆలిండియా జేఈఈ మెయిన్స్‌లో చిన్నవాల్గోట్ ఆణిముత్యం మెరుపు

**నిజామాబాద్ రూరల్, ఫిబ్రవరి 21 (ప్రజా జ్యోతి)**

దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో సిరికొండ మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామానికి చెందిన జక్కు ప్రనోన్య అద్భుత ప్రతిభ కనబరిచి 99.18 శాతం స్కోర్ సాధించింది. గ్రామీణ నేపథ్యంలో నుంచే జాతీయ స్థాయిలో సత్తా చాటి, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.

ప్రనోన్య సాధించిన ఈ ప్రతిష్టాత్మక ర్యాంక్‌పై గ్రామంలో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. ఆమె పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమే ఈ విజయానికి మూలకారణమని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. చిన్నప్పటి నుంచే చదువుపై ఆసక్తి చూపుతూ, లక్ష్యసాధన కోసం కష్టపడి సాధన చేసిన ప్రనోన్య, ఇప్పుడు జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దడివే గణేష్, ఉప సర్పంచ్ రోండ్ల గోవర్ధన్ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చిన ప్రనోన్య భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గ్రామ యువతకు ఆమె ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.అలాగే ఆమె తల్లిదండ్రులు జక్కు ప్రవీణ్, జక్కు స్వరూపలకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. తమ కుమార్తె సాధించిన విజయంపై వారు ఆనందం వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయులు మరియు కుటుంబ సభ్యుల సహకారం వల్లే ఈ ఫలితం సాధ్యమైందని తెలిపారు.గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రనోన్య విజయగాథ, సిరికొండ మండలానికి మాత్రమే కాకుండా మొత్తం నిజామాబాద్ జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యాసాధనతో దేశానికి సేవ చేయాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.



# బషీరాబాద్ ప్రభుత్వ ఐటీఐలో ఉచిత షార్ట్‌టర్మ్

**కమ్మర్ పల్లి ఫిబ్రవరి21, ప్రజా జ్యోతి.**

కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఉచిత షార్ట్‌టర్మ్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ ఎం. కోటిరెడ్డి తెలిపారు. జిల్లాలోని యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ కోర్సుల్లో భాగంగా 'ఆటోమేటివ్ ఆటోమేషన్ అండ్ రోబోటిక్ ఇంజనీరింగ్' అనే మూడు నెలల శిక్షణా కార్యక్రమం అందించబడుతోంది. ఈ కోర్సుకు ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

అర్హతగా కనీసం ఎస్ఎస్సి ఉత్తీర్ణత ఉండాలి. ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ పూర్తి చేసినవారు,అలాగే ఇంటర్ లేదా డిగ్రీలో ఫెయిల్ అయినవారూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అభ్యర్థుల కనీస వయసు 24 సంవత్సరాలు ఉండాలి.ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు విధానం అమలులో ఉంటుందని చెప్పారు.

ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు ఆధునిక ఆటోమేటివ్ ఆటోమేషన్, రోబోటిక్స్ రంగాల్లో ప్రాయోగిక నైపుణ్యాలను సాధించగలరని తెలిపారు. పరిశ్రమలకు అనుగుణంగా ప్రాక్టికల్ శిక్షణతో పాటు సాంకేతిక పరిజ్ఞానం అందించబడుతుందని చెప్పారు.కోర్సు పూర్తిచేసిన వారికి ఇచ్చే సర్టిఫికెట్ విదేశాలకు వెళ్లే వారికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ నైపుణ్యాలతో ప్రముఖ పరిశ్రమలు,ప్రధాన కంపెనీల్లో ఉపాధి అవకాశాలు పొందవచ్చని వివరించారు.

ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



# రెండు వారాల్లో 134 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు

### రూ. 12.10 లక్షల జరిమానా -- 13 మందికి జైలు శిక్ష

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 21 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గడిచిన రెండు వారాలుగా మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు.

తేదీ 09-02-2026 నుండి 20-02-2026 వరకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో మొత్తం 134 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిని సంబంధిత కోర్టుల్లో హాజరుపరచగా, కోర్టులు మొత్తం రూ. 12,10,000 జరిమానా విధించాయి.ఇందులో 13 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించబడినట్లు పి. సాయి చైతన్య తెలిపారు. ట్రాఫిక్ నియమాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసులు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

ఈ క్రింది సూచనలు తప్పక పాటించాలి.

మద్యం సేవించి వాహనాలు నడపకూడదు.

వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా వెంట ఉంచుకోవాలి.

ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని కమిషనర్ కార్యాలయం స్పష్టం చేసింది.



# రాజ్యాధికారం మే మన ద్యేయం కావాలి

**- మున్నూరు కాపులు ఏకం కావాలి**

**- కొత్తగా ఎన్నికైన మున్నూరు కాపు కౌన్సిర్లు**

**ఆర్మూర్,పిబ్రవరి 21(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్,తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాధికారమే లక్ష్యంగా రానున్న ఎన్నికల్లో మున్నూరు కాపు సామాజిక వర్గం ఏకం కావాలని మున్సిపల్ నూతన కౌన్సిలర్లు అభిప్రాయపడ్డారు. శనివారం ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మున్నూరు కాపు పటేల్ సంఘం (ఎంకెపిఎస్) ఆధ్వర్యంలో నూతనంగా కౌన్సిలర్లుగా గెలుపొందిన ఏడుగురు మున్నూరు కాపు మున్సిపల్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం మున్నూరు కాపు యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో పలుమార్లు ముఖ్యమంత్రి అయ్యే అవకాశాన్ని జారవిడుచుకున్న మున్నూరు కాపు నేతలు ఈసారి ఖచ్చితంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. పార్టీలకతీతంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే స్థానానికి మున్నూరు కాపు నేతలు పోటీ చేయాలని, పార్టీలకతీతంగా వారిని మున్నూరు కాపు కుల సంఘాలు మద్దతు తెలిపి గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా 3వ వార్డు కౌన్సిలర్ యామాద్రి కవితా భాస్కర్, 35వ వార్డు కౌన్సిలర్ సదాక్ వినోద్, 34వ వార్డు కౌన్సిలర్ నర్శు నవీన్, 12వ వార్డు కౌన్సిలర్ తాటి నీలిమ హనుమాన్లు, 13వ వార్డు కౌన్సిలర్ కొడిగెల మల్లయ్య, 33 వ వార్డు కౌన్సిలర్ బొగడమీది రాణి సుమన్, 9వ వార్డు కౌన్సిలర్ పోచంపాడ్ శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపుల ఐక్యత బలపడాలనీ, సంఘటితంగా రానున్న ఎన్నికల్లో కూడా మున్నూరు కాపుల ఐక్యతను చాటాలనె ఉద్దేశంతో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లను సన్మానించినట్లు మున్నూరు కాపు పటేల్ (ఎంకెపిఎస్) సంఘం అధ్యక్షులు శేఖర్ తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంఘం శాశ్వత అధ్యక్షులు గోపు దేవిదాస్, గౌరవ అధ్యక్షులు గుర్తే సాయన్న, కోశాధికారి గజ్జి శ్రీనివాస్, సభ్యులు పెంట జలంధర్ పటేల్, లక్ష్మీ నరసయ్య పటేల్, లెక్చరర్ దేవన్న పటేల్, భోజన పటేల్, లక్ష్మణ్ పటేల్, పవన్ పటేల్, గంగాధర్ పటేల్, నాగేష్ పటేల్, గంగారం పటేల్, నరేందర్ రావు పటేల్, సంగం అనిల్ పటేల్, గజ్జి సాయన్న పటేల్, హనుమాన్లు పటేల్, సురేష్ పటేల్, రాజేశ్వర్ పటేల్, మురళి పటేల్, రవి పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సీనియర్ నాయకుల కుటుంబాలనుపరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 21**

ఇందల్వాయి మండల కేంద్రంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకుల కుటుంబాలను ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఈరోజు పరిమర్శించారు చంద్రయన్ పల్లి గ్రామంలో సీనియర్ నాయకులు కుమ్మరి గంగాధర్ తల్లి మరణించినందున వారిని పరామర్శించాడు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గండి తండా లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించినందున వారి కుటుంబాన్ని పరమర్శించి వారిని ఓదార్చారు

ఇందల్వాయి తండా లో కాంగ్రెస్ సీనియర్ నాయకులైన ముడవత్ నారాయణ నాయక్ బాదవత్ వసంత్ నాయక్ మాతృమూర్తులు ఇటీవల మృతిచెందినందున వారి కుటుంబాన్ని పరిమర్శించి ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు కూడా కృంగిపోవద్దని వారికి ధైర్యం చెప్పిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోత్కూరు నవీన్ గౌడ్. సర్పంచ్ రాజు నాయక్ గండితాండ సర్పంచ్ వనిత. బలరాం నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోతిలాల్ నాయక్ తాండ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు



# ఇందల్వాయి మండలంలో తిరుమన్ పల్లి గ్రామపంచాయతీలో వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారం





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 21**

ఇందల్వాయి మండల కేంద్రంలోని తిరుమల్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో గత సర్పంచ్ ఎన్నికల సమయంలో ఉపసర్పంచ్ ఎంపిక విషయంలో వాడు సభ్యులు మధ్య నెలకొన్న వివాదం కారణంగా వాడు మెంబర్ల ప్రమాణ స్వీకారం అప్పటినుండి ఇప్పటివరకు నిలిచిపోయింది ఈ వివాదం గ్రామ పాలనలో కొంతకాలంగా అనిషితిని సృష్టించింది. అయితే శనివారం నాడు గ్రామ పాలకవర్గ సభ్యులు అందరూ కలిసి చర్చలు జరిపి పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకున్నారు అనంతరం వార్డ్ మెంబర్ల ప్రమాణస్వీకారం కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి ఎంపీడీవో అనంతరావు సమక్షంలో జరిగింది ఎంపీడీవో అనంతరావు నూతన వార్డ్ మెంబర్లను ప్రమాణస్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలిపారు గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు. అనంతరం సర్పంచ్ ఎంపీటీసీ కిషన్ మాట్లాడుతూ పాలకవర్గం ఏకమై ఊరిలో ఉన్న సమస్యలపై మాట్లాడ మైనది ఏ వార్డులో అయితే మంచినీరు లేకుంట ఉందో ఆ యొక్క వార్డులను తక్షణమే గుర్తించి ఆ వాడుకో మినీ వాటర్ ట్యాంక్. బోరు లాంటి ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ కిషన్ సూచించారు ఎలాంటి సమస్య అయినా మన ఊరి సమస్యకు మనమే కారకులమని ఆయన గుర్తు చేశారు. గ్రామ ప్రజలు పరిమాణాన్ని స్వాగతిస్తూ ఇకపై గ్రామ అభివృద్ధి పనులను వేగవంతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ వాడు నెంబర్లు ఉపసర్పంచ్ పంచాయతీ సెక్రటరీ కారోబార్ వాటర్ మాన్ భాస్కర్ కామదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక మంజూరు ఆన్‌లైన్ దరఖాస్తులు చేయాలని తహశీల్దార్ సూచన



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 21 (ప్రజా జ్యోతి)**

జక్రాన్‌పల్లి మండలంలో మన ఇసుక వాహనం ఆన్లైన్ దరఖాస్తుపై ఇసుకను తహసిల్దార్ ప్రారంభించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు ఇసుక సరఫరా ప్రక్రియ కొనసాగుతోంది. జక్రానపల్లి మండలంలో శనివారం ఆన్‌లైన్ దరఖాస్తు ఆధారంగా కలిగోట్ గ్రామంలో మాదాపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రెండు ట్రాక్టర్‌ల ఇసుకను మంజూరు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు.మన ఇసుక వాహనం మంజూరు పూర్తిగా ఆన్‌లైన్ దరఖాస్తుల ఆధారంగానే జరుగుతుందని స్పష్టం చేశారు. కావున ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన వారికి ప్రభుత్వం ద్వారా ఇసుక మంజూరు చేయబడుతుందని పేర్కొన్నారు.ఇళ్ల నిర్మాణం వేగవంతం కావడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తున్నదని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జక్రాన్ పల్లి తహశీల్దార్ కోరారు.

# జోరుగా మొరం త్రవ్వకాలు

## రోడ్డు పక్కనే త్రవ్వకాలు చేయడం వల్ల పెద్ద గుంతలు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో భయం గుప్పెట్లో ప్రజలు ప్రయాణికులు

**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా చందూరు మండలం లక్ష్మాపూర్, కారేగాం శివారు ప్రాంతంలో తిమ్మాపూర్ శివారు ప్రాంతంలో ప్రధాన రహదారి పక్కనే జోరుగా మొరం త్రవ్వకాలు చేస్తున్న వైనం పలువురికి నీవేర పరుస్తుంది. మొరం త్రవ్వకాలు ప్రతిరోజు ఇలా జరుగుతుందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ప్రధాన రహదారి పక్కనే ప్రతిరోజు మొరం త్రవ్వకాలు చేయడం వల్ల పెద్ద గుంత ఏర్పడిందని వాహనపుదారులు ప్రయాణికులు ఈ రహదారి గుండా వెళ్లడానికి భయం పడుతున్నారని పొదమరిస్తే గుంతలో పడి ప్రమాదం జరిగే పరిస్థితులు ఉన్నాయని, కొన్నిసార్లు అనుమతులు కొన్నిసార్లు అనుమతులు లేకుండా జోరుగా మొరం త్రవ్వకాలు చేయడం వల్ల వాల్టా చట్టానికి తూట్లు పడుతుందని ఇలాగైతే భావితరాల వారికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ప్రజలు అంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయలేదు అదే విధంగా గ్రామ సర్పంచ్ ను ఫోన్ చేస్తే ఎమ్మార్వోకు మాట్లాడి గుడి కోసం మొరం త్రవ్వకాలు చేస్తున్నామని కొంతమంది అక్రమంగా మొరం త్రవ్వకాలు చేస్తున్న విషయం వాస్తవమే అని, మా గ్రామస్తులు కాకుండా ఇతర గ్రామస్తులు కొంతమంది అక్రమంగా క్రమకాలు చేస్తున్నారని సమాధానం ఇచ్చారు



# రుద్రూర్ లో ఉర్దూ మీడియం పాఠశాల వద్ద మిషన్ భగీరథ నల్లాలు ధ్వంసం

## ఉర్దూ మీడియం పాఠశాల ఎదుట నీళ్లు జామ్ రోడ్లపై నీళ్ల ప్రవాహం రాకపోకలకు ఇబ్బంది రాజీవ్ నగర్ కాలనీ ఉర్దూ మీడియం పాఠశాల వద్ద స్కూల్ వద్ద నీళ్లు జామ్ అనేక రోజుల నుంచి మిషన్ భగీరథ నీటి ట్యాంకు నుంచి నీళ్లు వచ్చి రోడ్డు జామవుతుంది గుర్తుతెలియని వ్యక్తులు నల్లలు ధ్వంసం చేయడం వల్ల నీళ్లు రోడ్లపై ప్రవాహం

**రుద్రూరు ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం ఆర్ఎంసి కాలనీలో గుర్తుతెలియ వ్యక్తులు ఉర్దూ మీడియం పాఠశాల వద్ద నల్ల టాప్ల ధ్వంసం చేయడం వల్ల నీరు లీకేజై ఉర్దూ మీడియం పాఠశాల ప్రాంగణం మొత్తం నీటితో జలమయింది దీంతో వాహనాలు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని ప్రజలు అన్నారు. ఉర్దూ మీడియం పాఠశాల వద్ద ఉన్న మిషన్ భగీరథ ట్యాంకు తరచూ ఫుల్ కావడం వల్ల నీరు కూడా జామవుతుందని అనేక రోజు నుంచి నీరు జామ్ కావడం వల్ల ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని పలువురు అంటున్నారు ఇప్పటికైనా దీనిపై చర్యలు తీసుకోని న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# వాగుల నుంచి జోరుగా ఇసుక తరలింపు



**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా చందూరు వాగు తిమ్మాపూర్ వాగు అదే విధంగా లక్ష్మాపూర్, గోవురు వాగు నుంచి జోరుగా ఇసుక అక్రమ రవాణా పగలు రాత్రి తేడా లేకుండా జరుగుతుందని పలువురు ఆరోపణలు చేస్తున్నారు వాగులలో డంపు ఉంచడంతోపాటు ప్రధాన కూడలి వద్ద డంపు ఉంచుతూ ఇసుకను అధిక రేట్లకు అవసరం ఉన్నవారికి విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటూ వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ప్రజలు అంటున్నారు. చందూరు మండలంలో ఈ వాగుల వద్ద అసలు ఇసుక పాయింట్ లేదు అయినప్పటికీ ఇసుక అక్రమ రవాణా జరుగుతుంది. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఇసుక పైంట్ అనేది చందూరు మండలంలోని వాగుల వద్ద ఇతర గ్రామాల్లో ఉన్న వాగుల వద్ద కూడా లేదని, ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఇసుక అవసరమై ఉంటే పాయింట్ ఉన్న ప్రదేశాల నుంచి ఇసుకను తెప్పించి దంపు ఉంచి అక్కడి నుంచి ఇసుకను పర్మిషన్ ఇస్తామని అన్నారు.